క్లుప్తంగా

కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆర్డీఓకు వినతి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

చౌటుప్పల్ : ఐకేపీ కేంద్రాల్లో ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఆర్డీఓ కంచర్ల వెంకటఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎలాంటి షరతులు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వినతి అందించిన వారిలో చీర్క సంజీవరెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, చీర్క అలివేలు, కృష్ణయ్య, శ్రీశైలం, అశోక్, వెంకటేష్ ఉన్నారు.

వక్ఫ్ భూముల పరిశీలన

రాజాపేట : మండలంలోని పలు గ్రామాల్లో గల వక్ఫ్ భూములను శనివారం నల్లగొండ సీఐడీ ఇన్‌స్పెక్టర్ పుష్పన్‌కుమార్, రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ముస్లింలకు ఇచ్చిన భూమి ఇతర వ్యక్తులు ఎవరైనా కబ్జాకు, అక్రమణకు గురిచేసిన వివరాలను ముస్లిం మతపెద్దలను అడిగి తెలుసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. వారి వెంట ముస్లిం మత పెద్దలు, గ్రామస్తులు ఉన్నారు.

జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భువనగిరి: జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలను ఇవ్వాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం రాష్ట్ర కార్యదర్శి కోల్పుల వివేకానంద మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్, ఉపాధ్యక్షుడు పాక జహంగీర్‌యాదవ్, ఇస్తియాక్, శంకర్, ఇంతియాజ్ ఉన్నారు.

నేడు శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం

వలిగొండ : మండలంలోని వెలువర్తిలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని నేడు (ఆదివారం) ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నానమాల ఉప్పలయ్య, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

మండల పరిషత్ అధికారులకు అదనపు బాధ్యతలు

రాజాపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమ్మెకు దిగడంతో వారి స్థానంలో శనివారం మండల పరిషత్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఎంపీడీఓ జ్ఞానప్రకాష్ తెలిపారు. ఎంఈపీఓ దినకర్‌కు నర్సాపురం, రాజాపేట, రేణికుంట, సూపరింటెండెంట్ హరితాదేవికి బసంతపురం, కాల్వపల్లి, నెమిల, సీనియర్ అసిస్టెంట్ ఖలీల్‌కు కొండ్రెడ్డిచెర్వు, కుర్రారం, మల్లగూడెం, పుట్టగూడెం, జూనియర్ అసిస్టెంట్ విజయ్‌కు జాల, న్యూజాల, పాముకుంట, సింగారం, టైపిస్ట్ నరేష్‌కు బేగంపేట, చల్లూరు, దూదివెంకటాపురం, రఘునాథపురం, కార్యదర్శి జలీల్‌కు బొందుగుల, బూర్గుపల్లి, లక్ష్మక్కపల్లి, పారుపల్లి, సోమారం గ్రామాల బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

ఇళ్లను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

బొమ్మలరామారం : మండలంలోని రామలింగంపల్లి గ్రామస్తులు తమ ఇళ్లు పగుళ్లు వచ్చేలా కంకర మిల్లుల యజమానులు బ్లాస్టింగ్‌లు పనులు చేస్తున్నారని ఇటీవల మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మైనింగ్ అధికారుల ఆదేశాల మేరకు ఎంఆర్‌ఐ వెంకట్‌రెడ్డి శనివారం ఇళ్లను పరిశీలించారు. స్టోన్‌క్రషర్‌లపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఆయన వెంట వీఆర్‌ఏలు, ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య, సత్యనారాయణ ఉన్నారు.

అక్రమ కట్టడాలను కూల్చడం అభినందనీయం

చౌటుప్పల్ : పట్టణంలో అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేయడం అభినందనీయమని మార్కెట్ మాజీ చైర్మన్ బడుగు మాణిక్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా పట్టణంలోని 112, 113 సర్వే నంబర్లలో అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

భూపాల్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

అడ్డగూడూరు : ఎర్ర భూపాల్ మృతికి సీపీఎం పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన భూపాల్‌రెడ్డి శుక్రవారం రాత్రి వడదెబ్బంతో మృతి చెందాడు. దీంతో ఆ పార్టీ నాయకులు శనివారం భూపాల్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పూర్తయితే అదనపు ఆదాయం!

- లింగరాజుపల్లి వద్ద పీఏసీఎస్ ఆధ్వర్యంలో పెట్రోల్‌బంక్ ఏర్పాటు
- రూ.25 లక్షలు కేటాయింపు
- మూడేళ్ల క్రితం పనులు ప్రారంభం.. ఇంకా అసంపూర్తిగానే



లింగరాజుపల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న పెట్రోల్ బంక్

ఆత్మకూరు(ఎం) : రైతుల శ్రేయస్సే ప్రధాన ఎజెండాగా, అదనపు ఆదాయం సమకూర్చుకునేందుకు ప్రాథమిక రైతు సేవా సహకార సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్‌బంక్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా యాదాద్రి జిల్లాలో ఆత్మకూర్(ఎం) మండలం లింగరాజుపల్లి వద్ద పది గుంటల భూమిలో పెట్రోల్‌బంక్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రూ.25లక్షలు వెచ్చించారు. 2021 జనవరి 5వ తేదీన బంక్ పనులు ప్రారంభించారు. కానీ, ఇప్పటి వరకు పూర్తికాలేదు. ప్రస్తుతం గది నిర్మాణం, మిషన్, బంక్, పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయి. ఇంకా చిన్నిచిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయి. బంక్ అందుబాటులోకి వస్తే ఈ మార్గంలో వెళ్లే వాహనదారులకు సౌలభ్యంగా ఉండడంతో పాటు పీఏసీఎస్‌కు అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

త్వరగా అందుబాటులోకి తేవాలి



పెట్రోల్‌బంక్ ఏర్పాటుకు రూ.25లక్షలు ఖర్చు చేస్తున్నారు. మూడు సంవత్సరాలు కావస్తున్నా పనులు పూర్తికావడం లేదు. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులకు సంబంధించి లెక్కలు కూడా చెప్పడం లేదు. బంక్‌ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి.

– పంజాల వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్

నెలరోజుల్లో ప్రారంభిస్తాం



ఆత్మకూరు(ఎం) పీఏసీఎస్ ఆధ్వర్యంలో లింగరాజుపల్లి స్టేజీ వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ పనులు దాదాపు పూర్తయ్యాయి. చిన్నచిన్న పనులు పెండింగ్ ఉన్నాయి. వీటిని కూడా నెల రోజుల్లో పూర్తి చేసి బంక్‌ను అందుబాటులోకి తీసుకువస్తాం.

– జిల్లాల శేఖరరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, ఆత్మకూర్(ఎం)

రైతులకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరి : తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : రైతులకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

భువనగిరి : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పద్మకు రూ.2.50లక్షలు, పట్టణంలోని తాతానగర్‌కు చెందిన మహేష్‌కు రూ.2లక్షలు మంజూరైన ఎల్‌ఓసీ చెక్కు పత్రాలను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పాశం మహేందర్‌రెడ్డి, పోలేపల్లి రమేష్, పరమేష్, స్వామి, సంగపాక భిక్షపతి, సంగపాక నవీన్, ఎల్లయ్య, వల్లపు లింగయ్య, మోత్కూరు శ్రీరాములు, పెద్దముత్తయ్య, మచ్చగిరి, యాదయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



మోత్కూరు : సదర్శాపురం గ్రామసభలో మాట్లాడుతున్న తిరుమలేష్

వలిగొండ : హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండాలని తహసీల్దార్ గణేష్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని పహిల్వాన్‌పురంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం హక్కులు అందరికి సమానంగా కల్పించిందన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి జైపాల్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు శివలింగం, ఎంపీటీసీ చేగూరి భారతమ్మ గోపాల్, ఏపీఓ యూన్సీ, నరేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామంలో రెవెన్యూ ఆర్‌ఐ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా మెంబర్ దాసరి తిరుమలేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దళితవాడల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వర్రె కవిత, హెచ్‌డబ్ల్యూఓ ప్రసన్న, వీఆర్‌ఏ సైదులు, దళిత పెద్దలు పర్రెపాటి భిక్షం, దొండ నర్సింహ, చిన్నభిక్షం, కొమురయ్య, అశోక్, అంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎస్సీ వాడల అభివృద్ధి, చేపట్టాల్సిన మౌలిక వసతులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, అక్షరాస్యత తదితర సమస్యలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సామ రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కాటంరాజు, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గుండాల : పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వంగాల గ్రామ దళితవాడలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాల అబ్బులు, ఉపసర్పంచ్ నర్సిరెడ్డి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంఆర్‌ఐ వెంకటేశ్వర్లు, మండల టెక్నికల్ అసిస్టెంట్ సోమయ్య పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



మోటకొండూర్ : లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న విప్ గొంగిడి సునీత



ఆత్మకూరు(ఎం) : సమ్మేళనంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

మోటకొండూర్ : నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం పరిధిలో నిర్మించిన 40డబుల్ బెడ్‌రూం ఇళ్లను శనివారం ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారం వచ్చిన అనంతరం ఎవరు కనీవినీ ఎరుగని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత మన సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. ఆయనకు అండగా రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో గెలిపించి జాతీయ రాజకీయల్లో ప్రధాన భూమికను పోషించేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిర, సర్పంచ్‌లు వడ్డెబోయిన శ్రీలత, పన్నాల బాయమ్మ, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ వీరస్వామి, బొట్ల యాదయ్య, గాజుల దామోదర్, పైళ్ల పాండురంగారెడ్డి, మల్లేష్, కృష్ణంరాజు, బాలరాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు..

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కప్రాయపల్లిలో బీఆర్‌ఎస్ క్లస్టర్ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకు చెందినట్లు తెలిపారు. తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి వస్తున్నారని అన్నారు. మండలంలో 2014ముందు 3637 ఎకరాల వ్యవసాయ సాగు ఉంటే ఇప్పుడు 18,127ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. అనంతరం ఆత్మీయ సమ్మేళన జిల్లా ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో సునీత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఆత్మీయ సమ్మేళన సమావేశంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, కన్వీనర్ లగ్గాని రమేష్ గౌడ్, మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీ, జిల్లా నాయకులు ఉప్పలయ్యయాదవ్, భాను, ప్రవీన్‌రెడ్డి, శ్రీనువాస్‌రెడ్డి, పర్వతాలు, మల్లేశంగౌడ్, మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

మే డేను విజయవంతం చేయాలి...

యాదగిరిగుట్ట : మే డేను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల బీఆర్‌ఎస్ కార్మిక విభాగం నేతలతో ఆమె సమావేశం నిర్వహించారు. మే డే రోజున చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం సైదాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్‌కేవీ మండల అధ్యక్షులు షాబుద్దీన్, కర్రె రాజు, రశీద్, ఐలయ్య, సోములు, విజయ్, నర్సింహులు, రాజు పాల్గొన్నారు.

మే డేను కార్మికులు పండగలా జరుపుకోవాలి



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

ఆలేరురూరల్ : మే డే దినోత్సవాన్ని కార్మికులు పండగలా జరుపుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో చాడబోయిన కనకయ్య, ఆంజనేయులు, పరుశరాములు, ఆంజనేయులు, రాజారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : కార్మిక దినోత్సవం మే డేను ఘనంగా నిర్వహించాలని ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు బొల్లేపల్లి అశోక్ పిలునిచ్చారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో చుక్క స్వామి, నాగయ్య, సిరికొండ శికుమార్, ఎడ్ల శ్రీనివాస్, రమేష్, నందు ఉన్నారు.

జిల్లా వ్యాప్తంగా చేయాలి.. మే డే ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని భారత్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం బీఆర్‌ఎస్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో నాయకులు స్వామి, సంతోష్, కృష్ణ, మల్లేష్ ఉన్నారు.

యాదగిరిగుట్ట : మే డే దినోత్సవాన్ని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఇందిరా కాలనీల్లో మే డేకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో గుట్ట మండల అధ్యక్షుడు రాములు, రావుల కలమ్మ, లక్ష్మి, స్వామి, పోశయ్య, రంజిత్, కిషన్, నరేష్, స్వామి తదితరులున్నారు.

వలిగొండ : మే డే దినోత్సవాన్ని వాడవాడలా ఎర్ర జెండాలు ఎగురవేసి విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వామి, గోపాల్, శ్రీనివాస్, వెంకటేశం, రాంచంద్రం, లింగం పాల్గొన్నారు.

బెల్లి లలిత సేవలు చిరస్మరణీయం



భువనగిరిటౌన్ : బెల్లి లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రవికుమార్

మోత్కూరు : తెలంగాణ గాన కోకిల, తెలంగాణ మలిదశ ఉద్యమానికి పునాది వేసిన బెల్లి లలిత సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బీఆర్‌ఎస్‌ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బెల్లి లలిత జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. యాదాద్రి భువనగిరిలో తెలంగాణ ఉద్యమకారులు నిర్వహించిన దగాపడ్డ తెలంగాణ సభను విజయవంతం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించారని సేవలను గుర్తు చేశారు. బెల్లి లలిత ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బెల్లి లలిత కుమారుడు శ్రీరామ్ మురళీకృష్ణ, బయ్యని రాజు, అన్నందాసు మణికంత, శ్రీహరి, అనంతయ్య, పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలోని అమరవీల స్థూపం వద్ద తెలంగాణ గానకోకిల బెల్లి లలిత జయంతిని శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు, నాయకులు బట్టు రామచంద్రయ్య, బెల్లి చంద్రశేఖర్, మాయ కృష్ణ, వివేకానంద, రఘుబాబు, వీరేశ్, శ్రీనివాస్, వెంకటేష్, అశోక్, సురేష్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పోస్టర్ల ఆవిష్కరణ

చౌటుప్పల్ : చండూరులో మే 4న నిర్వహించే సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, రామలింగం, పిల్లి శంకర్, నర్సింహ, భిక్షపతి, రెహ్మాన్, సుధాకర్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు పట్టణ విద్యుత్ ఏఈ హరినాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జంఖానగూడెం చౌరస్తా నుంచి సమ్మద్ చౌరస్తా వరకు విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఈ మార్గంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

అనుమతి పత్రాల అందజేత

చౌటుప్పల్ : వేసవిలో తైక్వాండో క్రీడా శిక్షణ తరగతుల నిర్వహణకు పట్టణంలో కొండ సైదులుగౌడ్, నారాయణపురంలో తొర్పునూరి మల్లేష్ లకు అనుమతి ఇస్తూ అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి శనివారం అనుమతిపత్రాలు అందజేశారు.

విద్యుదాఘాతంతో రెండు ఆవులు మృతి

మోటకొండూర్ : విద్యుదాఘాతంతో రెండు పాడి ఆవులు మృతి చెందిన ఘటన మండలంలోని చామాపూర్ గ్రామంలో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎల్లంల శోభారాంరెడ్డి ఆవులను తన పొలంలోకి మేతకోసం తోలుకెళ్లారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పొలంలో విద్యుత్ వైర్లు తెగిపడి ఉండడంతో మేతకు వెళ్లిన ఆవులు ప్రమాదవశాత్తు తీగకు తగిలి మృతి చెందాయి. దీంతో రూ.1.20లక్షల నష్టం వాటిల్లిందని రైతు శోభారాంరెడ్డి వాపోయారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్

తుర్కపల్లి : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు వాసాలమర్రి, గంధమల్ల, చిన్నలక్ష్మపూర్, ములకలపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు ఆంజనేయులు, మల్లప్ప, వాణిపరమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు నర్సింహులు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ముత్యాలు, ఎంపీటీసీ కరుణాకర్, వనజహన్మంత్‌రెడ్డి, డైరెక్టర్లు వెంకటేశ్, మాధవి పాల్గొన్నారు.

జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



భువనగిరి : సమ్మెలో పాల్గొన్న కార్యదర్శులు



మోటకొండూర్ : సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

భువనగిరి : అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కార్యదర్శుల సంఘం మండల నాయకుడు మహేందర్ డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వారు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. సమ్మెలో కార్యదర్శులు దాసరి పద్మారెడ్డి, అనిల్, లోకేష్, రాజు, చంద్రయ్య, శేఖర్, ఆమని, కవిత, సబిత పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె రెండోరోజుకు చేరుకుంది. సమ్మెలో మహేందర్, రాహుల్, మల్లేష్, సర్వర్‌నాయక్, ఇందిర, స్వప్న, మీనా శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి కోరారు. పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు శనివారం సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సంఘీభావం తెలిపిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్ యాదాసు కవితాయాదయ్య, ఉపసర్పంచ్‌లు కల్లూరి నాగేష్, గుండాల భిక్షం, ఇస్తారి ఉన్నారు. సమ్మెలో చంద్రశేఖర్, అయ్యపరెడ్డి, స్వరూప, నరేష్, రసూల్, పావని, రమేష్, ఉమాశంకర్, విఠల్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రెండో రోజు కొనసాగింది. సమ్మెలో కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, శివ, శ్రీనివాస్, నరేష్, నర్సింహ, సుభాష్, రమేశ్, పరమేశ్, రజిత, సుమలత పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలో పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం సీపీఎం పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. డిమాండ్లను పరిష్కరించాలని ఆర్డీఓ కార్యాలయంలో కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సైదులు, చీరక సంజీవరెడ్డి, రాగీరు కృష్ణయ్య, అలివేలు, శ్రీశైలం, ముత్యాలు, నాగరాజురెడి ఉన్నారు.

బొమ్మలరామారం : సర్వీస్‌ను క్రమబద్ధీకరించి తమ సమస్యను పరిష్కరించాలని పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ప్రారంభించిన నిరవధిక సమ్మె శనివారం రెండో రోజుకు చేరుకుంది. సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జనగాం శేఖర్, రవీందర్ రెడ్డి, రాంబాబు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కుశంగల భాను, హనుమాన్, సురేంద్రనాథ్, రమాదేవి, భాను, స్వప్న, మల్లేష్ పాల్గొన్నారు.

గుండాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 2వ రోజుకు చేరుకుంది. సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు దయాకర్‌రెడ్డి, రమేష్, మున్వార్, ధనుంజయ్‌లు సంఘీభావం తెలిపారు. సమ్మెలో శ్రీనివాసాచారి, ఎం.రాజు, ప్రియాంక, ఈ.రాజు, బాలలక్ష్మి, విజయ, సరిత, సైదులు, రమేష్, నూరోద్దీన్, మధు, మౌనిక పాల్గొన్నారు.

వలిగొండ : సమస్యలు పరిష్కరించాలని పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కోరారు. శనివారం మండల కేంద్రంలో వారు చేస్తున్న నిరవధిక సమ్మె రెండోరోజుకు చేరుకుంది. సమ్మెలో వీసం నరేందర్, శ్రీనివాస్, హుస్సేన్, శివ, నవనీత, సురేష్‌రెడ్డి, మౌనిక, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారం రెండోరోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్లకార్డులతో వారు నిరసన వ్యక్తం చేశారు. సమ్మెలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు టి.నవీన్, నాయకులు రేకులపల్లి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, గాంధీ, రాజమహేందర్‌రెడ్డి, పవన్, ఉమేష్, స్వర్ణ, మమత, మౌనిక, జ్యోతి, దేవమణి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శనివారం రెండో రోజుకు చేరుకుంది. సమ్మెలో సంఘం నాయకులు సీహెచ్ మమత, సుభాష్, నరేష్, పాండు, జ్యోతిర్మయి, లక్ష్మి, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, దశరథ ఉన్నారు.

మోటకొండూర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో శనివారం నిరవధిక సమ్మె నిర్వహించారు. సమ్మెలలో కార్యదర్శులు కోటేష్, నందు, సోఫియా, శ్రీనివాస్, శశిధర్, అశోక్ ఉన్నారు.

తుర్కపల్లి : జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు అరెరాజు అన్నారు. శనివారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహిస్తున్న కార్యదర్శులతో పాల్గొని మాట్లాడారు. సమ్మెలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నజీర్, ప్రధాన కార్యదర్శి నరేందర్, శివశంకర్, శ్రీనివాస్, వెంకటేష్, సాయికుమార్, కొండయ్య, అల్తాఫ్, సోమేశ్, లాలయ్య, స్వరూప, జ్యోతి, రోజా, శిరీష, సుప్రజ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి స్టాప్‌బాల్ పోటీలకు ఎంపిక

బీబీనగర్ : మండలంలోని సాంఘిక సంక్షేమ సైనిక మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన మమత గోవాలో మే 1న జరిగే 13వ స్టాప్‌బాల్ ఫెడరేషన్ నేషనల్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 23న హైదరాబాద్‌లోని మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సెలక్షన్లలో మమతను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

రైతులను పట్టించుకోని ప్రభుత్వం

తుర్కపల్లి : తెలంగాణ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని, ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో తడిసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని పెద్దతండా కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజుగౌడ్, వెంకటేశం, మేకల శ్రీనివాస్, నరేందర్‌నాయక్, రమేశ్ నాయక్, శత్రునాయక్, పాండు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలి

భువనగిరి : మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని నమాత్‌పల్లి, బస్వాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. వారి వెంట సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కృష్ణ, నాయకులు అంజిరెడ్డి, రాసాల వెంకటేష్, చంద్రయ్య, మధు పద్మమ్మ, సునీత ఉన్నారు.